# సుబ్బారావు చెంప చెళ్ళు మంది.

ఉలిక్కి పడి ఎదురుగా నిలుచున్న కానిస్టే బుల్ కన్నారావ్ని ఆశ్చర్యంగా చూస్తూ "తమరు నన్ను కొట్టారా?" అడిగాడు.

కన్నారావ్ కసిగా చూస్తూ "కాదు. ముద్దు పెట్టుకున్న... ఆ ముఖం చూడు విమానంలో పల్లి బఠానీలు అమ్ముకునే ముఖం నువ్వునూ..." అన్నాడు.

సుబ్రావుకు ఆ చెంప దెబ్బను నమ్మాలనిపించ డంలేదు. ఇంట్లో దొంగలు పడ్డారని కంప్లైంటు ఇచ్చేందుకు వచ్చాడు. కానిస్టేబుల్ని రిపోర్టు రాసుకుని కేసును పర్యవేక్షణ చేయమని అడిగాడు. అంతే. చెంప చెళ్లుమంది.

"తమరు కొట్టడానికి గల కారణం తెలుసుకో వచ్చా సర్..." బుర్ర గోక్కుంటున్నాడు.

మళ్లీ చెంప చెళ్లుమంది. "నన్నే దబాయిస్తూ క్వశ్చన్లు వేస్తావురా? ఎన్ని గుండెలురా నీకు..."

"తెలీదు సర్... ప్రస్తుతం గుండె నొప్పిలేదు. గుండె ఆపరేషన్ చేయించుకోలేదు. ఒక్కటే గుండె వుండి వుండాలి. ఇంతకి కంప్లైంటు రాసుకుని రంగంలోకి దిగుతావా..." అని ఎందుకైనా మంచిదని ఓ అడుగు వెనక్కి వేశాడు.

కన్నారావ్ ఈసారి కొట్టిన దెబ్బ గాలిలో తేలిపోయింది. కన్నారావ్ విసుగ్గా "అలా దూరం జరగకురా!... దెబ్బలు తిని చావాలి... జేమ్స్ బాండ్లా అలా తప్పించుకుంటే నాకసి ఎలా తీరునురా ..." అన్నాడు.

సుబ్రావ్కు అతనిపై జాలేసింది. ఓ అడుగు ముందుకేసి చెంపను మహాత్మాగాంధీలా చూపి "ఫర్వాలేదు సర్... కొట్టుకోండి... కసి తీర్చుకోండి సర్... కాని మా ఇంట్లో పడిన దొంగల్ని పట్టుకుని నా పాతిక వేల సొమ్ము నాకిప్పిస్తే చాలు ... కొట్టండి సార్... ఇందా... ఈ చెంప ఎంత నున్నగా వుందో... మెల్లిగా కొట్టండి సర్... మీ లేత చేయి కమిలిపోతే నేను తట్టుకోలేను..." ఓవర్ డ్రామ బిల్డప్ ఇచ్చాడు.

కన్నారావ్కు విసుగేసి "నీ... నీలాంటి దద్దోజనాన్ని నా హిస్టరిలో మొదటి సారి చూస్తున్న.. అరే... పాగల్ గా... గట్ల కాదు తమ్మి... చేతిలో ఓ వెయ్యి రూపాయిలు పెట్టి ఇన్వెస్టిగేషన్ చేయండి సార్ అని రికార్డు చేయాలి... అంతేకాని... చేతులు కట్టుకోకుండా నిలుచుని దొంగల్ని పట్టుకో అని చెప్పరాదు... మేము నీ నౌకర్లమా... చెప్పు..." బుజ్జగించాడు.

ట్యూబ్ లైట్ అప్పుడు వెలిగింది. అదీ సాయింటే అనిపించింది. ఈ రోజుల్లో అవినీతి లేనిదెక్కడ. పోలీసుల్ని ఫ్రీగా ఇన్వెస్టిగేషన్ చేయమంటే ఎందుకు చేస్తారు? ఎవరి బాబు నౌకర్లని

## స్మయిల్ ప్లీజ్

- దురికి మోహనరావు



... నిజమే. డబ్బులిచ్చి పన్లు చేయించుకోవాలి. వాళ్ళ కష్టానికి తగిన ప్రతిఫల మివ్వాలి.

సుబ్రావ్ వెంటనే జేబులోంచి వెయ్యి రూపాయలు తీసి అతని చేతిలో పెట్టాడు. కన్నారావ్ మనసు తెలుగు లేదా తమిళ గంగలా ఉప్పొంగింది. సుబ్రావ్ని ఎంతో ప్రీతిగ చూస్తూ "సారి తమ్ముడు... దుర్మార్గున్ని. అనవసరంగా నిన్ను కొట్టాను. నేను పురుగులు పడి ఛస్తాను...నీ ఉసురు ఊరికే పోదు... నన్ను దీపంలా వెంటాడి వేధిస్తుంది" కుమిలిపోతున్నట్లు బిల్డప్పిచ్చాడు.

సుబ్రావ్ గుండె గిల గిల లాడింది. "భలేవారు సర్... అదే మీ తమ్ముడైతే కొట్టరా... అన్నయ్య చేతి దెబ్బలోనే కమ్మదనం అనుభవిస్తేనే తెలుస్తుంది. మరి కేసు..." పెదవులు చప్పరించాడు.

కన్నారావు కంప్లైంటు రాస్కొని సంతకాలు తీస్కొని సబ్ ఇన్స్పెక్టర్ గదిలోకి సుబ్రావ్తో పాటు వెళ్లాడు. కేసు త్వరగా ఆచరణలోకి రావాలనే ఎత్తుతో "సర్... సుబ్రావ్ సాయాన నా

"ఫర్వాలేదు సార్... కొట్టుకోండి. కసి తీర్చుకోండి సార్. కానీ మా ఇంట్లో పడిన దొంగల్ని పట్టుకుని నా పాతిక వేల సొమ్ము నాకిప్పిస్తేచాలు......"

బామ్మర్ది సర్... వీళ్ల అక్కనే నేను చేసుకున్నాను ... మనవాడే... దొంగలు పడి దోచుకున్నారు. కేసు ... ఎలాగైనా అన్నాడు.

సబ్ ఇన్స్పెక్టర్ సత్తయ్య ఉత్సాహంగా చూస్తూ "అరే... ఇంతకాలంగ చెప్పలేదే... మనోడే నన్నమాట... రెండు రోజుల్లో కేసు మూసేలా చేస్తా సుబ్రావ్... పదవోయ్ ... నీకు మంచి విందు ఇస్తా... పద..." అని లేచాడు.

సుబ్రావ్ మనసు పులకించింది. ఓ సబ్ ఇన్స్పెక్టర్ పార్టీ ఇవ్వడం ... ఒష్... తనలాంటి లోక్లాస్ పక్షికి ఎంత గర్వం...

స్కూటర్పై కూర్చుని ఇద్దరు బయలుదేరారు. బార్లో సత్యం పీకలదాకా తాగాడు. సుబ్రావ్ కూల్ డ్రింక్స్ సేవించాడు. నాలుగు కోళ్ల మాంసాన్ని సత్యం పీక్కుతిన్నాడు. చికెను బిర్యాని బొజ్జ నిండా నింపి "బిల్ కట్టవోయ్ సుబ్రావ్" అని మెల్లిగా జారుకున్నాడు.

సుబ్రావ్ బుర్ర గిర్రుమంది. గత్యంతరం లేక బిల్ కట్టి ఇంటికి జారుకున్నాడు.

మరుసటి రోజు సత్యం కాస్త సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధర్మారావ్‌తో "సర్... ఇతడు నాకు కావాల్సిన మనిషి. మా నాన్న ఉంపుడుకత్తె కొడుకు... ఎలాగైనా దొంగల్ని పట్టుకుని న్యాయం చేయించండి" అని పరిచయం చేయించాడు.

ధర్మారావు హేపీగా సుబ్రావ్‌కు కరచాలనం చేసి "నైస్ టూ మీట్ యూ బ్రదర్. మీ అమ్మ మరీ లూజ్ క్యారెక్టరా? ఎనివే... నిన్ను చెత్త బుట్టలో వేయకుండా పెంచింది. సెక్స్ ఈజ్ నాట్ ఎ క్రైమ్... రేపు వచ్చి కలువు... ఆ నా కొడుకుల్ని పట్టి బొక్కలో తోస్తా... అన్నట్లు... సో టేప్ రికార్డర్ మార్కెట్‌లోకి వచ్చిందట. రేపు వస్తు వస్తు ఓటి పట్రా. రాగానే నీ డబ్బులు నీకిచ్చేస్తా... నాకు అంచాలంటే గిట్టదు. ఆ..." అన్నాడు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ని హర్ట్ చేయడం ఇష్టం లేక అంగీకరించాడు. అంగీకరించిన దాన్ని ఆచరించాడు.

మరుసటి రోజు టేప్ రికార్డర్‌తో రాగానే ధర్మారావు పులకరించిపోయి రెండు టీలు తెప్పించి ఇచ్చాడు.

పెద్దాళ్ళతో పరిచయాలు పెరుగుతున్నందుకు సుబ్రావ్ సంతోషించాడు. అప్పటికే 20 వేలు ఇలాంటి ఖర్చులకు అయిపోనై. నెల రోజులు కుక్కలా తిరిగాడు. బాటా చెప్పులు అరిగాయి.

ఓ రోజు ధర్మారావు విసుగ్గా "ఏంటయ్యా. ఉర్కే వస్తుంటావు. మా ప్రయత్నాలు మేము చేస్తున్నాంగా... వెళ్లు... మరో కంప్లైంటు రాసివ్వు" అన్నాడు.

మళ్లీ రాసి ఇచ్చాడు... ధర్మారావు ఆశ్చర్యంగా చూసి "ఓర్నీ. మీ ఇంటి నెంబరు 366/2/24/మూడా? నిజంగానా?" అడిగాడు.

సుబ్రావ్ గుడ్లు మిటకరిస్తు "అవునుసర్... ఏ?" దిగులుగా అన్నాడు.

"ఏమిటయ్యా. ఈ 24/మూడు మా స్టేషన్ పరిధిలోకి రాదు... మరో పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. అవతలికెళ్లు" కాగితం విసిరాడు.

సుబ్రావ్ గుండె చెరువైంది. విచారంగా నడుస్తున్నాడు. దొంగలు దోచుకుంది 25 వేలు, పోలీసులు దోచుకుంది 20 వేలు. మొత్తం 45కు బొక్క.

ఓ పిల్ల కెమ్మర తీస్తూ "స్మయిల్ ప్లీజ్" అంది.

# గోలక్షేపం

-రాంపా

## రహ'దారిద్ర్యం'

"హైద్రాబాద్‌లో మొదటిసారి రోడ్డు దాటబోయి చచ్చినా మళ్లీ నగరం మొహం చూడనని శపథం చేశావుగా?"

"అవును, చేశాను!"




"మయసభలో దుర్యోధనుడు పడినంత బాధ పడ్డావుగా?"

"అవును పడ్డాను. కానీ ఓడిపోదలచుకోలేదు. అందుకే పట్టుదలతో శోధించి సాధించాను. బుల్లెట్, జావా, యజ్డీ ఏ వాహనాన్నయినా అవలీలగా నడుపుతున్నాను."

"నడపడం కాదు నడవడం ఎలా వుంది?"

"ఓహో! అదా! నేను రోడ్డు మీదుంటే ఆగి, చూచి వెనక్కైనా, ముందుకైనా వాహనాలు తప్పించుకు పోవాల్సిందే నేను మాత్రం రోడ్డు మీద విచ్చలవిడిగా నడుస్తున్నాను."

"ఫుట్‌పాత్‌లు ఉపయోగించడం లేదా?"

"అవి అనాథలకు 'ఫుడ్‌పాత్'లు! పిచ్చివాడా! విసిగించకు, విను! మనం నడిపే బండికి బ్రేకులుంటే తప్పు. మనం తిరిగే వైపుకు గుర్తులు చూపడం నేరం, అటోవాళ్లెదిరిస్తే ప్రాణానికే ముప్పయిలా ఎన్నో పద్ధతులు అవలంభిస్తేనే మన మూలంగా ఎందరో వికలాంగులై టెలిఫోన్ బూతులు పెట్టుకుంటారు, కళ్ళు, కిడ్నీలు దానాలు చేస్తారు, మృతకళేబరాలై వైద్యవిద్యకు ఉపయోగపడతారు!"

"ఈ జ్ఞానబోధ నీకెవరు చేశారు నాయనా?"

"ఎవరూ చేయలే! ఈ మహానగరంలో కదిలే ప్రతి పౌరుడూ ఆ విధంగా నోటితో చెప్పకుండా చేతలతోనే విజ్ఞాన కిరణాలు వెదజల్లుతాడు!"

"మరి పోలీసులు, నియమాలు నిబంధనలు ఏం చేస్తున్నాయి?"

"నీలాంటి బుద్ధిమంతులకు గడ్డి తినిపిస్తున్నాయి!"

"ఇంత బతక నేర్చావు యింతకీ నువు చేస్తున్న ఉద్యోగం ఏంటో?"

"ట్రాఫిక్ కానిస్టేబుల్!"

"ఆ!!"

